# గుమ్మా...గుమ్మ

—కె. మోహన శర్మ

"ఏయ్ దొంగా!" ఒక్కసారి ఆమె తన ఎదుట ప్రత్యక్షం అయిందనుకునేసరికి రవి ఆలోచనలలోంచి ఈ లోకంలో పడ్డాడు.

విమానం రన్‌వే మీదికి చేరి ఆగగానే హైదరాబాద్ వచ్చినందుకు తనకి చాలా సంతోషంగా వుంది. 'ఎయిర్‌పోర్టు'లో తన తల్లిదండ్రులకోసం కాక తన కోసం, ఇంతకాలంగా వేచిన ఆమె అందాల కోసం వెదుకుతున్నాయి.

"ఏరా బాగున్నావా!" తండ్రి ప్రశ్న.

"ఏం నాన్నా ఇలా చిక్కిపోయావ్" తల్లి ఆవేదన.

"ఆ...ఆ బాగానే వున్నానే"

"ఏంటిరా ఎవరికోసం వెదుకుతున్నావు!"

"అబ్బే! ఒక స్నేహితుడి కోసం వెతుకుతున్నాను"

"హలో రవి! బాగున్నావురా!"

"అరే కిరణ్ ఎంత కాలం అయిందిరా నిన్ను చూసి. బాగున్నావా?"

చిన్ననాటి తన స్నేహితుడు ఎదురుపడ్డాడు. కానీ తన కళ్ళు ఇంకా ఆమె కోసం వెదుకుతూనే వున్నాయి. ఏదీ 'తన లత. కనబడదేం? తను వస్తున్నట్లు పంపిన ఉత్తరం చేరలేదా?

ఇల్లు చేరారు అంతా! స్టేట్స్ నుంచి తిరిగి వచ్చినా రవి ఆలోచనలన్నీ ఆమె గురించే. సిగరెట్ వెలిగించాడు.

"రవీ నువ్వు నా కోసం రావాలి. మరే ఆడపిల్లనీ చూడకూడదు. 'ఆ' పన్లేవీ చేయకూడదు. తెలిసిందా! ఇది నా ఆర్డరు" అని తను వెళ్ళేముందు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.

కిరణ్ లత గురించి చెప్పిన సంగతులు ఇంకా కూడా తను జీర్ణం చేసుకోలేకపోతున్నాడు.

★ ★ ★

"నిజంగానేరా! మా నాన్న నీ పెళ్ళి నిశ్చయం అయిందని లతావాళ్ల నాన్నకు చెప్పిన తరువాతే లత పెళ్ళి బలవంతంగా జరిగింది"

"ఛ! మా నాన్న ఎంత ద్రోహం చేసాడు. లత పెళ్ళి చేసుకుందా? తను మాత్రం ఏం చేస్తుంది. తల్లిదండ్రులకు తలవంచాక ఆమె మీద కోపం, ద్వేషంకన్నా రవికి ఇప్పుడు ఆమె అంటే ప్రేమ, గౌరవం పెరిగాయి.

"లత ఎలా వుందో? ఏం చేస్తుందో? ఎలాగైనా తనని చూడాలి. మాట్లాడాలి"

★ ★ ★

"సెలవు ఎన్ని రోజులకు దొరికిందిరా" తండ్రి ప్రశ్నతో మళ్లీ ఈ లోకంలోకి వచ్చాడు రవి.

"నాలుగు నెల్లు"

"మరి పెళ్లి చేసుకుని అమ్మాయితో తిరిగి వెళ్ళు. అక్కడ ఎంతకాలం ఒంటరిగా!"

"చూద్దాం"

"చూద్దాం అంటే కాదు. మంచి సంబంధాలు నాలుగు చూసాం. ఏదో ఒకటి నువ్వు సెటిల్ చేసుకుంటే నీకెక్కడ బాగుంటుందంటే అక్కడ ఘనంగా పెళ్లి జరిపిద్దాం"

"ఇప్పుడు కాదు. నేను అర్జంటుగా ఆఫీసు పని మీద మద్రాసు, బొంబాయి వెళ్లాలి. ఆ తరువాత ఏ సంగతయినా. దగ్గర దగ్గర నెలరోజులు పట్టవచ్చునే తిరిగి రావడానికి. నేను వచ్చాక చూద్దాం"

"సరే నీ ఇష్టం"

★ ★ ★

మంచం మీద పడుకున్నాడేగానీ రవికి నిద్రపట్టడంలేదు. అటూ ఇటూ దొర్లుతూనే వున్నాడు.

ఆ బ్రహ్మదేవుడు బహుశా సరస్వతీదేవి పురిటికి వెళ్లినప్పుడు తీరికగా లతని సృష్టించి వుంటాడు.

లత తన కళ్లముందు మెదలగానే ఆమె అందాలు అన్నీ ఒక్కసారిగా రవికి కనిపించాయి. విశాలమైన కళ్ళు, నున్నటి బుగ్గలు, సూటిగా వుండే ముక్కు, చిన్న నోరు!

చక్కని చిన్న పెదిమలు. ఎత్తయిన ఎదపొంగులు. సన్నటి నడుం! ఓహ్! తలుచుకుంటేనే ఒళ్లు స్పందిస్తోంది. నిజంగా జీవితం పంచుకుంటే ఆ ఆనందం ఊహించుకుంటూ నిద్రలోకి జారిన రవి స్వప్నలోకాల్లో తేలిపోయాడు.

★ ★ ★

మద్రాసు ఎక్స్‌ప్రెస్ ఫస్టుక్లాసులో కూర్చున్న రవి ఆలోచనల్లు లత చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. మనసు, ప్రేమ ఎంత బలమయినవి. పెళ్లి వ్యవస్థకు, శరీరానికి సంబంధించినదే అయినా దానిముందు ప్రేమ, మనసు, హృదయాల కలయిక తల దించుకోవలసిందేనా! నో!



ఎక్కడ మనసుంటే అక్కడ మార్గం వుందన్నారు.

"లతని కలవాలి. ఆ తరువాతే తన అమెరికా ప్రయాణం" ఒక నిర్ణయానికి వచ్చిన తరువాతే రవికి చిన్న కునుకు పట్టింది.

★ ★ ★

మద్రాసు మాంబళంలోని ఆరవ వీధిలో నాలుగవ మలుపులో నాల్గవ ఇల్లు. అడ్రసు మళ్లీ ఒకసారి చూసుకున్నాడు రవి.

"లత తనని గుర్తు పడుతుందా? తనని లోపలకు రానిస్తుందా? తనని పరాయి సొత్తు చేసినందుకు నన్ను క్షమిస్తుందా? తను వ్రాసిన ఉత్తరాలన్నీ ఏం అయిపోయినట్టు? తన హృదయంలో గల ప్రత్యేక స్థానం లతకి కాక ఇంకెవ్వరికీ ఇవ్వగలదు? వాళ్లాయన బాగుంటాడా? పరిచయం లోనే అనుమానించడుకదా! ఛ! వెనక్కి వెళ్లిపోతేనో!

ఏం అయినా సరే! లతని చూడాలి. ఇంత దూరం వచ్చింది ఎందుకు?" గేటులోకి అడుగుపెట్టాడు.

కాలింగ్ బెల్లయితే నొక్కాడుగానీ మనసు వేగం పుంజుకుంది. తలుపు తెరుచుకుంది.

"యారువేండా సామి" పనిమనిషనుకుంటాను.

"రామనాథరావుగారు"

"ఇల్లా" లేరు అని అర్థం అనుకుంటాను.

"అమ్మగారు వున్నారా?"

"ఇరు సామి" ఉండమని కాబోలు చెప్పి లోపలకు వెళ్లింది.

"ఎవరూ?"

అదే! అది తప్పకుండా లత కంఠమే. సందేహంలేదు" తన ఆనందం హద్దులు తప్పుతుంటే తనుతనే కంట్రోలు వేసుకున్నాడు రవి"

"అరే రవి!" లత ఆశ్చర్యంతో తబ్బిబ్బయింది.

"రవీ బాగున్నావా? నేను ఇంకా గుర్తున్నానా! ఒంటరిగా వచ్చావా?నీ శ్రీమతి ఏది? ఇండియాకి ఎప్పుడు వచ్చావు? మీ అమ్మా నాన్న కులాసానా?"

"ఆ" ఆమెను చూడ్డంతోనే మతి పోగొట్టుకున్నవాడిలా నోరు తెరిచి నుంచున్నాడు రవి.

"అరే అక్కడే నిలబడ్డావే. లోపలకు రా" అవడంతో ఈ లోకంలోకి వచ్చాడు.

"లతా బాగున్నావా?"

"కూర్చో! కాఫీ ఇవ్వనా?"

"వద్దు కొంచెం విషం ఇవ్వు"

"ఛ చాల్లే ఏంటా మాటలు రవీ" కాఫీ తాగి బట్టలు మార్చుకుని స్నానం చెయ్యి. తీరిగ్గా మాట్లాడుకుందాం"

వలాకీగానే వున్నట్లువున్నా లతలో జీవం మాత్రం లేదు అని గ్రహించాడు.

★ ★ ★

తల ఆరబెట్టుకుంటూనే అడిగాడు రవి. "లతా మీ ఆయనేరి? నిన్ను బాగా చూసుకుంటాడా? పిల్లలు ఎక్కడ? జాబ్ చేస్తున్నావా ఏమన్నా?"

"మాట్లాడు లతా! నేను ఇప్పుడు అంటే తప్పవుతుందేమోగానీ లతా ఐ లవ్ యు! నువ్వు

లేకుండా ఎట్లా నేను ఉండగలననుకున్నావు''

''మీ ఆయన ఫోటో అయినా చూపెడతావా?'

''రవీ నీకు నిజంగా ఆయన్ని చూడాలని వుందా?''

''అదేం ప్రశ్న లతా''

''అయితే వుండు చూపిస్తాను'' అంటూ జాకెట్లో దాచుకున్న ఒక చిన్న ఫోటో తీసింది లత.

''ఇదే దీనికి సరైన స్థానం రవీ!''

ఫోటో చూసి ''లతా?!'' ఒక్కసారిగా అదిరిపడ్డాడు రవి.

అది తన ఫోటో. తను అమెరికా వెళ్తున్నప్పుడు లతకి ఇచ్చింది.

''అవును రవీ! ఐ లవ్ యు'' ఒక్కసారిగా రవిని ఒళ్లోకి లాక్కుని గుండెలకు హత్తుకుని నుదుట ముద్దు పెట్టుకుంది.

''చాలు లతా ఈ జీవితానికి!''

''మీ ఆయన గురించి చెప్పలేదు''

''ఆయన ఒక శాడిస్టు. తను తప్ప ఇంకొకరు సుఖపడకూడదు. ఆయన ఎదుట నవ్వకూడదు. మంచి బట్టలు కట్టుకోకూడదు. కలిసి నడవకూడదు. సరదాగా తిరగకూడదు. సినిమాలకి వెళ్లకూడదు. స్నేహితులతో మాట్లాడకూడదు. నెలకోసారి వస్తారు. ఎక్కడ వున్నారు అని అడగకూడదు. మొన్ననే వైజాగు వెళ్లారు! రవీ నన్ను నీతో తీసుకెళ్లవూ?'' ప్రార్థనాపూర్వకంగా అడిగింది.

''లతా నిజంగానేనా! నన్ను నమ్మమంటావా? లేక ఎప్పటిలాగానే నన్ను ఆట పట్టిస్తున్నావా?''

''లేదు రవి. నేను ఈ జీవితంలో అలసిపోయాను. ఈ జీవితంవద్దు. నాకు కావాల్సింది నన్ను కోరుకునే మనిషి. నా గురించి తపించిపోయి ఇప్పుడు నన్నే చూడాలనుకునే నా రవి! నా జీవితం, నా శరీరం, నా సుఖం అన్నీ నువ్వే రవీ''

''రవీ పెళ్లయినా కూడా నాకు మూడు నిద్రలు అంటే తెలీదు. ఈ చిన్న కోరిక తీర్చవూ''

''లతా ఇది కలా? నిజమా?''

అతని చూపుడువేలు లత పాపిడిని దాటి



## మొత్తం

''నన్ను ప్రేమించి నీ హృదయం మొత్తం నాకు అర్పించేసావ్ కదూ'

' పరవశంగా అంది మాలతి.

''లేదు... నా డబ్బులు మొత్తం నీకు అర్పించేసాను'' అన్నాడు రాజు.

—సి హెచ్.వి.వి.ఎస్.మూర్తి
(కొమరగిరిపట్నం)

ముక్కు మీదుగా సుతారంగా జరుగుతూ పెదిమల దగ్గర ఆగింది.

''లతా నా వేలు ఎక్కడ ఆగి చూపెడితే అక్కడ ముద్దులు పెట్టుకోవాలని నా మనసు ఆజ్ఞ''

ఆమె పెదిమలపై తియ్యగా ఒక ముద్దు పెట్టిన తరువాత ఆ వేలు మరి కొంచెం క్రిందకి జారింది.

''ఏయ్!''

''తప్పదు''

మరొక గట్టి ముద్దు!

అక్కడ మంచి సుతారంగా నడుంమీద వీణ మీటింది.

నరనరాలు మత్తెక్కుతుంటే ఆమె తన్మయత్వంలో పరవశించిపోతోంది. ఆమెకి ఇదే తొలి అనుభూతి!

ఇక ఆగలేకపోయింది ఆమెలోని ఆడతనం. రవిలోని మగతనం ఒక్కసారిగా కట్టలు తెంచుకున్న నదిలా ఉరకలు వేసింది.

★ ★ ★

''రవీ కాఫీ'' బెడ్‌రూం కిటికీకున్న కర్టెన్ తొలగిస్తూ రవిని మేల్కొలిపింది లత.

''లతా ఆ కర్టెన్ తియ్యకు. నాకు వెలుగుచూడ్డం ఇష్టంలేదు. ఈ మూడు ప్రొద్దులూ కూడా మూడు రాత్రులు చెయ్యి ప్లీజ్'' ఒక్కసారిగా ఆమెను తన మీదికి లాక్కుంటూ యాక్టివ్ అయిపోయాడు రవి.

★ ★ ★

''రవీ ఎక్కడికి ప్రయాణం?'' చాలా బాధగా తన ప్రాణం ఎవరో లాక్కుపోతున్నట్లు అడిగింది లత.

''నన్ను విడిచి వెళ్లకు రవి! నన్ను కూడా నీతో తీసుకువెళ్లవూ'' లత కంఠం కంపించింది. కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

''ఛ.ఛ ఏంటి లతా చిన్నపిల్లలాగా! నిన్ను విడిచి నేను ఎట్లా వుండగలననుకున్నావు?''

''నీ ప్రయాణం కాదు లతా మన ప్రయాణం, ప్రణయ ప్రయాణం''


''నా ఫ్రెండ్ కిరణ్ హైదరాబాద్‌లో పెద్ద లాయర్. వాడు ఇక్కడ మద్రాసులోని అమెరికన్ కాన్సులేటు ఆఫీసర్. మన అమెరికా ప్రయాణానికి కావాల్సిన పత్రాలు, పాస్‌పోర్టు అన్నీ సిద్ధం చేసాడు.''

''మనం ఇప్పుడు తిరుపతి వెడుతున్నాం లతా! అక్కడ స్వామివారి ఆశీర్వచనాలతో మనం ఒకటి అవుతాం. ఆ తరువాత మన ప్రయాణం డైరెక్టుగా స్టేట్స్‌కి. అక్కడకు వెళ్లాకే నాన్నకు ఉత్తరంతో గుణపాఠం, మీ ఆయనగారికి షాక్ ట్రీట్‌మెంట్''

రవి సిద్ధం చేసిన విడాకుల పత్రం మీద ఆనందంగా సంతకాలు చేసింది లత.

✳





## 'కైకాల' పరవశం

'యమలీల' హిట్ అయిన తరువాత నటుడు కైకాల కెరీర్ గ్రాఫ్ పెరిగింది. 'ఘటోత్కచుడు' చిత్రంలో ఎస్.వి.రంగారావు నటించిన పాత్ర డిటో వేయడంతో మరింత సంబరపడిపోయాడు. ''ఎంతయినా పురాణ పాత్రల్ని పోషించడంలో థ్రిల్ వుందండీ. ఎన్నో సోషల్ పిక్చర్స్‌లో వేసినా ఒక యమధర్మరాజు, ఒక ఘటోత్కచుడు ఇచ్చిన అనుభవాన్ని మిగిల్చిన అనుభూతినీ పంచలేవు'' అంటూ పాత్ర ఫోజులో సాంతం లీనమైపోయి పరవశంతో చెప్పేడు కైకాల.

—సాయిరాం

